క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక



భూపాలపల్లి రూరల్: చిట్యాల మండలం దూత్‌పల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 50 మంది యువకులు జెడ్పీటీసీ గొర్రెసాగర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి యువకులకు కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యువమోర్చా వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి మధుకర్, ఒడితల 5వ వార్డు మెంబర్ బానోత్ రాకేష్, లక్ష్మీపురం తండా గ్రామ యూత్ అధ్యక్షుడు గౌని శివ, ముక్కెర మురళి, కంకటి అరుణ్, అఖిల్, బండి ప్రవీణ్, కర్ణకంటి సతీష్, మహేందర్, హరీష్, శ్రీకాంత్, ప్రభాస్, కాంపెల్లి రఘు, బానోతు ప్రదీప్, బానోతు విలేకర్, ఓల్లాల వెంకటేష్, బయ్యారం తిరుపతి, బానోతు కపిల్, రావుల సుమంత్ ఉన్నారు.

రేపు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి

కాటారం: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి, కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి వేడుకలతో పాటు మండల కేంద్రంలో లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని పద్మశాలి కులస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమ్మయ్య కోరారు.

రేపు సర్వసభ్య సమావేశం

కాటారం: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రేపు(బుధవారం) చైర్మన్ చల్ల నారాయణరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సీఈఓ ఎడ్ల సతీశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం కార్యకలాపాలు, అభివృద్ధి పనులు, రుణాలు, తదితర అంశాలపై సభ్యులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఈఓ కోరారు.

వినతిపత్రం అందజేత



మహదేవపూర్: మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్‌కు దళితబంధు మంజూరులో జరిగిన తప్పిదంపై వినతిపత్రం అందజేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.. లబ్ధిదారులైన మాదిగలకు అన్యాయం జరిగిందని అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. దుర్గయ్య, దర్మయ్య, సమ్మయ్య, మహేష్, రాజు, సరిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

చేయూత



టేకుమట్ల: మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మచ్చ మొండయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న చంద్రశేఖర్ సోమవారం 25కిలోల బియ్యాన్ని అందించారు. హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాల్లో విధులు నిర్వర్తిస్తూ మండల కేంద్రంలో ఆర్థిక సాయం చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

భూపాలపల్లి రూరల్: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. యువకుడు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తాండ్ర సుధీర్(23) చిన్నప్పటి నుండి బ్లడ్ తక్కువ ఉండేది. నెలకోసారి హైదరాబాద్‌కు వెళ్లి గాంధీ ఆస్పత్రిలో బ్లడ్ ఎక్కించుకొని వచ్చేవాడు. రెండు రోజుల క్రితం అమ్మమ్మ ఇంటికి పోయిన సుధీర్‌కు జ్వరం, కడుపులో నొప్పి రావడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సుధీర్ మృతి చెందాడు. బ్లడ్ ఇన్‌ఫెక్షన్ వల్లనే సుధీర్ మృతి చెందడాని వైద్యులు తెలిపారని గ్రామస్తులు తెలిపారు. మృతుడు తండ్రి గతంలోనే మృతిచెందగా మృతుడికి తల్లి, సోదరుడు ఉన్నారు. కాగా, మృతుడి కళ్లను డోనేట్ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



కాటారం: సమ్మె చేస్తున్న ఆశ కార్యకర్తలు



టేకుమట్లలో..

కాటారం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలు మండల కేంద్రంలో సోమవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు విన్నవించిన ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆశవర్కర్లకు ఇస్తున్న పారితోషికాలను రూ.18వేలు పెంచి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్‌కార్డుల మంజూరు, రూ.5లక్షల భీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశవర్కర్లకు ప్రమోషన్ కల్పించడంతో పాటు వేయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్‌లు నెలకు రూ.వెయ్యి చొప్పున 16 నెలల డబ్బులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో మండలంలో ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



మహదేవపూర్‌లో..

టేకుమట్ల: న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ ఆశ వర్కర్లు సోమవారం నుంచి తహసీల్దారు కార్యాలయంలో ఎదుట నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు ప్రమాద బీమా రూ.5లక్షలను ప్రకటిస్తూ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. అర్హతలను బట్టి ఏఎన్ఎం, జీఎన్ఎంలుగా పదోన్నతులను కల్పించాలని, మట్టి ఖర్చుల కింద రూ.50వేలను చెల్లిస్తూ, టీబీ స్పూటమ్ బాక్స్‌లను ఆశలతో పంపించరాదని, జాబ్ చార్ట్‌లను వెంటనే విడుదల చేసి, పీఆర్సీ, ఏరియల్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐరెడ్డి తిరుమల, రమా, కృష్ణవేణి, సరిత, సునీత, సుజాత, పద్మ, శ్రీలత, సుమలత, విజయ, పావణి, కోమల, లత, శ్రీమతి, స్వప్న, పెరుమాండ్ల కోమల, రజిత, పెర్కారి రమా, శారద, స్వప్న, కల్పనలు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం ఆశ వర్కర్లు నిరహార దీక్ష చేపట్టారు. తమ సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ దీక్షలో కాళేశ్వరం, అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న జయప్రద

చిట్యాల: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తప్పనిసరిగా పౌష్టిహాకారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయప్రద హాజరై మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు కిశోర బాలికలలో పోషకాహార లోపాన్ని, రక్తహీనతను తగ్గించుట కోసం ఐదు శాఖలు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 30 వరకు ప్రతీ గ్రామంలో ర్యాలీలు, సమావేశాలు, ప్రతిజ్ఞలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత అలవార్చుకోవాలని కోరారు. అనంతరం తల్లులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చింతల సంధ్యారాణి, భాగ్యమ్మ, అరుణ, సుజాత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

నేడు చెస్ పోటీలు



మాట్లాడుతున్న కుమార్

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు(మంగళవారం) మండల స్థాయి చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి స్థానంలో నిలిచిన విజేతకు రూ.3వేలు, రెండవ స్థానంలో నిలిచిన విజేతకు రూ.2వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు డ్రా తీసి 10 గంటలకు ఆట ప్రారంభించడం జరుగుతుందని కుమార్ పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.100 చెల్లించి పోటీల్లో పాల్గొనాలని కోరారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న సచిన్

మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన దుర్గం దుర్గమ్మ కిడ్నీకి సంబంధించిన వ్యాధితో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.లక్ష50వేల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంజూరు చేయించారు. దీంతో సోమవారం ఆ ఎల్‌ఓసీ పత్రాన్ని దుర్గమ్మ కుటుంబ సభ్యులకు శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకులు సచిన్ అందజేశారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

టేకుమట్ల(రేగొండ): గణపతి నవరాత్రోత్సవాల అనంతరం నిమజ్జనాన్ని గణపతి మండప నిర్వాహకులు ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సూచించారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనం కోసం వెళ్లే ప్రతీ వాహనం ఫిట్‌నెస్‌ను కలిగి ఉండాలని, డ్రైవర్‌కు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. విగ్రహానికి కేటాయించిన నంబర్‌ను వాహనం ముందు భాగంలో అంటించాలని, వాహనం వెళ్లేటప్పుడు వాహన చక్రాల వద్ద పిల్లలు ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ వైర్లను పైకి ఎత్తే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జనానికి వెళ్లే వారు మద్యం సేవించరాదని, నిర్ణీత సమయంలో నిమజ్జనం చేసి, క్షేమంగా ఇళ్లు చేరుకోవాలన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

టేకుమట్ల(రేగొండ): సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రేగొండ మండల కేంద్రంలోని సీసీ కెమెరాలను పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీసీ కెమెరాలు పోలీసులతో సమానమని, ఏదైన సంఘటన జరిగితే సీసీ కెమెరాల ఆధారంగా కేసును చేదించేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. వ్యాపారులు సైతం వారి వ్యాపార సముదాయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

మహదేవపూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హైదారాబాద్ కళాజాత బృందం చేత సోమవారం ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, కళాబృందం మేజీషీన్ చిరంజీవి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల పంపిణీ



సన్మానిస్తున్న గణపతి కమిటీ సభ్యులు

భూపాలపల్లి రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీ ఎస్‌బీఐ సమీపంలో గల గణపతి మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళ భక్తులకు, చిన్న పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. కాగా, కాలనీలోని చార్మినార్ సారీ సెంటర్ యజమాని మహమ్మద్ ఇస్మాయిల్ కులమతాలకు అతీతంగా ఆటల్లో విజేతలైన వారికి బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మహమ్మద్ ఇస్మాయిల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తుమ్మేటి రామ్‌రెడ్డి, నారాయణ, శంకరయ్య, లక్ష్మారెడ్డి, బాపురెడ్డి, వెన్నపురెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు పురస్కారం



సునీత

కాటారం: కాటారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత గుర్రం జాషువా జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్యం, సేవా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి పురస్కారాలు అందజేశారు. ఇందులో భాగంగా సాహిత్య రంగంలో ప్రిన్సిపాల్ సునీతకు ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజనమ్మ చేతుల మీదుగా అందజేశారు. సునీత పురస్కారం అందుకోవడంపై పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్ కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి కోరుతూ భారత జాగృతి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ.. దివ్యాంగుల చట్టం 2016 ప్రకారం అర్హులైన దివ్యాంగులకు దళిత బంధు, బీసీ బందు, డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి, తదితర పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో బ్యాక్ లాగ్ పోస్టులను దివ్యాంగులతో భర్తీ చేయాలన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, జిల్లాలోని సింగరేణి, జెన్కో, 100 పడకల ఆస్పత్రి , ఆర్టీసీ వంటి ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సంఘం నాయకులు జిట్టబోయిన ప్రశాంత్, సాదా రఘు, ముదురుకోళ్ల నర్సయ్య, సతీష్ రాజేశ్వరరావు, ప్రభాకర్, చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న సాంబమూర్తి

గణపురం: విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని ఎస్సై సాంబమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 67వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ శారీరక దృఢత్వం తప్పనిసరి అని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది అన్నారు. ప్రతి ఒక్కరూ మనోధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని, ప్రతీ ఒక్కరిలో దాగి ఉన్న శక్తి సామార్థ్యాలను వెలికి తీసి, నైపుణ్య క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, జోనల్ కన్వీనర్ చిర్ర రఘు, జోనల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సరిత, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, అమ్జద్‌పాషా, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత



సమ్మె నోటీస్ అందిస్తున్న ఆపరేటర్లు

టేకుమట్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ ఆపరేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.. సోమవారం ఎంపీడీఓ అనిత, ఎంపీఓ సురేష్‌లకు ఈ పంచాయతీ ఆపరేటర్లు సమ్మె నోటీస్‌ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చాలీ చాలని వేతనాలతో పాటు, ఉద్యోగ భద్రత కరువై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆపరేటర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య బీమా, కారుణ్య నియామకాలను చేపట్టాలని చేపట్టాలని డిమాండ్ చేశారు. వినయ్, సుమన్, తదితరులు ఉన్నారు.

‘లబ్ధిదారులకు అందని పథకాలు’



వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీలు

కాళేశ్వరం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, గృహలక్ష్మి పథకాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మంజూరు చేస్తున్నారని, అర్హులైన సామాన్య లబ్ధిదారులకు అందడం లేదని మహదేవపూర్, మహాముత్తారం, గణపురం జెడ్పీటీసీలు గుడాల అరుణ, శారద, గండ్ర పద్మ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేష్‌మిశ్రాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ నాయకులు, వారికి సంబంధిత వ్యక్తులకు మంజూరు చేస్తున్నారని, ఆలిస్టులను నిలిపి అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి అందజేయాలని విన్నవించారు.

గుడుంబా స్వాధీనం



అరెస్టు చూపుతున్న పోలీసులు

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి వద్దగల మేడిగడ్డ బ్యారేజి అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద సోమవారం గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మహరాష్ట్రలోని నడికుడా గ్రామనికి చెందిన రామఐయ్యను గుడుంబా తరలిస్తుండగా అదుపులోకి తీసుకోని 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోని అతడిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం



గోరికొత్తపల్లిలో..



చిట్యాల: భీష్మనగర్‌లో ..



కాళేశ్వరం: కుంకుమ పూజలో మహిళలు

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని పంగిడిపల్లి గణేశ్ మండపాలల్లో ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి నవరాత్రోత్సవాల్లో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న సంపత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

గోరికొత్తపల్లిలో..

స్నేహ యూత్ ఆధ్వర్యంలో గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిట్యాల: అన్నదానంలో పాల్గొన్న భక్తులు

అన్నదానం

చిట్యాల: మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం, కైలాపూర్, జడలపేట శివారు భీష్మనగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొడెల సదానందం, నందం, రాయమల్లు, హరీష్, బండారి శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి కుంకుమపూజ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మెట్‌పల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. సోమవారం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమ పూజా కార్యక్రమాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు.

భూమి పూజ



భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మహాముత్తారం: మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం ఈజీఎస్ నిధుల నుంచి రూ.20లక్షలు మంజూరయ్యాయి. దీంతో సోమవారం భవన నిర్మానం కోసం గ్రామ పంచాయతీ పాలక వర్గం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సోమ శాంతకుమార్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి బాబు తదితరులు ఉన్నారు.